జూ చూసొద్దాం

సందర్శన టికెట్ రేట్లు పెరిగినా..తగ్గని ఆదరణ

చార్మినార్: పాతబస్తీలోని నెహ్రూ జులాజికల్ పార్కును సందర్శించడానికి చిన్నారులతో పాటు పెద్దలు సైతం ఇష్టపడుతున్నారు. జూ సందర్శనకు ఆన్‌లైన్ టికెట్ బుకింగ్ చాంతాడంత క్యూ లైన్‌లకు ఫుల్‌స్టాప్ పడింది. జూ సందర్శకులకు పలు సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. అందుకే టికెట్ రేట్లు పెరిగినా.. ఆదరణ తగ్గలేదు. అంతేకాకుండా మనం ఎక్కడి నుంచైనా జూ సందర్శన టికెట్లను ఆన్‌లైనా ద్వారా ముందుగానే బుక్ చేసుకోవచ్చు. జూ బుకింగ్ కౌంటర్ వద్ద ఉండే క్యూలతో ఇబ్బంది పడాల్సిన అవసరం లేదు. సో..మనల్ని మనమే మరచిపోయి కాస్సేపు సరదాగా..ఉల్లాసంగా..ఉత్సాహంగా గడపడానికి నెహ్రూ జులాజికల్ పార్కు చక్కని వేదిక. అంతేకాకుండా మొబైల్ నావిగేషన్ యాప్‌తో గైడ్ లేకుండానే జూ పార్కును చుట్టి రావచ్చు. గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని జూ సందర్శనకు వెళితే..జూ పార్కులోని అన్ని ఎన్‌క్లోజర్స్‌తో పాటు ఇతర సమాచారాన్ని మన కళ్ల ముందుంటుంది. గత నెల 1వ తేదీ నుంచి కొత్త రేట్లు అందుబాటులోకి వచ్చాయి. గతంలో పెద్దలకు వీక్ డేస్‌లలో రూ.70, చిన్నారులకు రూ.45 లుగాను..వీకెండ్‌తో పాటు సెలవు రోజుల్లో రూ.80, రూ.55 ఉండగా.. ప్రస్తుతం రెండు కేటగిరీల వారీగా కాకుండా వారం

ఆన్‌లైన్ బుకింగ్‌తో క్యూకు ఫుల్‌స్టాప్

నావిగేషన్ యాప్‌తో గైడ్ లేకుండానే సులువుగా జూ సందర్శన



సరస్సులో ఆకట్టుకుంటున్న కొంగలు



నెహ్రూ జులాజికల్ పార్కు

రోజుల్లో పెద్దలకు రూ.100, చిన్నారులకు రూ.50గా నిర్ధారించారు. వీటితో పాటు జూ సందర్శనలో వివిధ కేటగిరీలకు కూడా రేట్లు పెరిగాయి.

ఆహ్లాదం, వినోదంతో పాటు విజ్ఞానం పంచుతున్న జూ..

నెహ్రూ జులాజికల్ పార్కు ఓ ఎంటర్‌టైన్ మెంట్ పార్కుగా కాకుండా సందర్శకులకు ఆహ్లాదం, వినోదంతో పాటు జంతువు, పక్షులపై కొత్త విషయాలను నేర్చుకునే విద్యాలయంగా చెప్పవచ్చు. దీంతో జూ సందర్శకుల రద్దీ కూడా పెరిగింది. అప్పుడప్పుడు వచ్చే పాఠశాలలు, కళాశాలలకు సెలవులతో పాటు వీకెండ్ రోజులలో జూపార్కును సందర్శించే సందర్శకుల సంఖ్య అధికంగా ఉంటుంది. వేలాది మంది సందర్శకులకు జంతువులు, పక్షులపై ప్రత్యేక అవగాహనను జూపార్కు అధికారులు కల్పిస్తూ జూలో అనేక కొత్త విషయాలను తెలుసుకునే అవకాశం కలిగిస్తున్నారు. కేవలం కాలక్షేపం కోసమే కాకుండా జంతు ప్రపంచం గురించి తెలుసుకునే విజ్ఞాన యాత్రగా జూ పార్కు సందర్శన ఉంటుంది. జూ పార్కును సందర్శించడానికి నగరంలోని అన్ని ప్రాంతాల నుంచి ఆర్టీసీ బస్సులు అందుబాటులో ఉన్నాయి.

జూ సందర్శనకు పెరిగిన ఆసక్తి..

జూలో లేని జంతువు, పక్షులను రప్పించేందుకు, జంతువు, పక్షుల సంతానోత్పత్తి చేపట్టడం ప్రారంభించాక జూ సందర్శన పట్ల సందర్శకుల్లో అమితమైన ఆసక్తి పెరిగింది. అత్యంత విషతుల్యమైన పాములు, విషం లేని పాములను స్నేక్ సెల్ బృందం ప్రదర్శిస్తూ వాటి వివరాలను సందర్శకులకు తెలియజేస్తూ పాములపై సందర్శకులకు ఉన్న అపోహలను తొలగిస్తున్నారు. అంతేకాకుండా వన్యప్రాణుల సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యలను వివరిస్తూ వన్యప్రాణులను దత్తత తీసుకునే వెసలుబాటును కల్పిస్తున్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు, కవర్లపై సందర్శకులను చైతన్యవంతులను చేస్తూ ప్లాస్టిక్ నివారణకు కృషి చేస్తున్నారు. సందర్శకులు రోజంతా ఉపశమనం పొందడమే కాకుండా ఆహ్లాదకరమైన చల్లని వాతావరణాన్ని ఆస్వాదిస్తూ వన్యప్రాణులను తిలకించడమే కాకుండా అనేక విషయాలను తెలుసుకోవడం లాంటి అనుభూతులను జూను సందర్శిస్తే కాని తెలియదు.

ఎప్పటికప్పుడు కొత్తదనం..

జూపార్కును అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దేందుకు పలు అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అంతరించిపోయే జంతువు, పక్షుల సంతానోత్పత్తిని చేపట్టేందుకు జూపార్కు కేంద్ర బిందువుగా ఉంది. చిన్నారులు ఆడుకునేందుకు చిల్డ్రన్స్ పార్కు, సేద తీరేందుకు పచ్చిక బయళ్లు, రచ్చబండలు, సహపంక్తి భోజనాలు చేసేందుకు పచ్చని తోరణాలతో విచ్చుకున్న పచ్చదనం జూపార్కు అందచందాలను తిలకించేందుకు విజిటర్ వ్యాన్, లయన్ సఫారీ, చిట్టి రైలు అందుబాటులో ఉన్నాయి.



అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే చర్యలు



పిఅండ్‌టి కాలనీలో అనుమతులు లేని నిర్మాణాన్ని సీజ్ చేస్తున్న అధికారులు

బండ్లగూడ: అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే వాటిపై చర్యలు తీసుకుంటామని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బి.శరత్‌చంద్ర సూచించారు. కార్పొరేషన్ పరిధిలోని పీఅండ్‌టీ కాలనీలోని ప్లాట్ నెంబర్:29–సీ బ్లాక్‌లో అనుమతులు లేకుండా నిర్మిస్తున్న బహుళ అంతస్తు నిర్మాణాన్ని అధికారులు సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వ నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. నిర్మాణాలు చేసే ముందే పూర్తి అనుమతులు తీసుకోవాలన్నారు.

రమేష్‌కు దళితరత్న అవార్డు



రమేష్‌కు అవార్డును ప్రదానం చేస్తున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ నాయకులు

మణికొండ: దళిత జాతి అభ్యున్నతికి కృషి చేసిన వారికి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ తరఫున ఇచ్చే దళితరత్న అవార్డు మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని శివాజీనగర్ అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కాల్వ రమేష్‌కు దక్కింది. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని సోమవారం రాత్రి రవీంద్రభారతిలో ఆయనకు అవార్డు అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ..మణికొండ గ్రామ దళితులకు తనవంతు సేవలను అందించినందుకు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి అవార్డు అందించటం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ నాయకులు పాల్గొన్నారు.

హైదర్‌గూడలో సుభాష్‌చంద్ర బోస్ విగ్రహం పునఃప్రారంభం



అత్తాపూర్: హైదర్‌గూడలో నేతాజీ సుభాష్‌చంద్ర బోస్ విగ్రహాన్ని మంగళవారం పునఃప్రారంభించారు. 52 ఏళ్ల తర్వాత మళ్లీ ఈ విగ్రహాన్ని పునరుద్ధరణ చేసి అధునాతన హంగులను దిద్ది ప్రారంభించామని నేతాజీ యూత్ అసోసియేషన్ సభ్యులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ చెన్నై కేంద్రం అఖిల భారత సహ సంయోజన్ ధర్మ జాగారం ఏలే శ్యామ్‌కుమార్, రామేశ్వరరావు, ఎస్.మల్లారెడ్డి, ఎం.కొమురయ్య, ఎం.నర్సింహ, అశోక్, శేఖర్‌రెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, జయానంద్‌రెడ్డి, గంగిడి సురేందర్ రెడ్డి, వనం శ్రీరాములు, బండారు నారాయణ, మ్యాడం మధుసూధన్ పాల్గొన్నారు.

రేపు సర్వీస్ మేళా

విజయనగర్‌కాలనీ: ఈ నెల 17న విజయనగర్ కాలనీ బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో సర్వీస్ మేళా నిర్వహిస్తున్నట్లు హైదరాబాద్ సెంట్రల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ వి.రామనాథం మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేళాలో కస్టమర్ సేవా ఫిర్యాదులు, బిల్లింగ్ ఫిర్యాదులు వెంటనే పరిష్కరించబడుతాయన్నారు. అంతేకాకుండా కొత్త కనెక్షన్లకు సంబంధించి అన్ని సేవలు, ప్లాన్, టారీఫ్‌లకు సంబంధించిన వివరాలు అధికారులకు వినియోగదారులచే వివరించబడుతాయన్నారు.

గుడిమల్కాపూర్‌లో బీజేపీ బస్తీబాట



గోల్కొండ: తెలంగాణలో ప్రజాదరణ ఉన్న పార్టీ బీజేపీ ఒక్కటే అని ఆ పార్టీ కార్వాన్ నియోజకవర్గం ఇన్‌చార్జి టి.అమర్‌సింగ్ అన్నారు. మంగళవారం ఆయన బీజేపీ నాయకులతో కలిసి బస్తీబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ తిరిగి తెలంగాణ ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. మరోవైపు పదేళ్ల పాలనలో దేశం ఏవిధంగా అభివృద్ధి చెందింది ప్రధాని మోదీ తీసుకుంటున్న నిర్ణయాలు, తదితర వాటిని ఆయన ప్రజలకు వివరించారు. ఆయన వెంట బీజేపీ గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షుడు తాళ్ల రాజేష్, సీనియర్ నాయకులు జి.సునీల్‌యాదవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డాక్యుమెంట్ రైటర్ల నిరసన



రాజేంద్రనగర్: స్లాట్ విధానం వద్దు..పాత పద్ధతే కొనసాగించాలని నిరసిస్తూ రాజేంద్రనగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద మంగళవారం తెలంగాణ డాక్యుమెంట్ రైటర్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో దస్తావేజు లేఖర్లు (డాక్యుమెంట్ రైటర్లు) ప్లకార్డులను ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా గురువారం, శనివారాలు డాక్యుమెంట్ రైటర్‌లు ఆఫీసులను మూసి వేయనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింహులు గౌడ్, యాదగిరి, జీవం రెడ్డి, శర్మ, రఫీ, క్రాంతికుమార్, ఖదీర్, రమేశ్, సాయినాథ్, పవన్, అస్లాం, ప్రభాకర్ రెడ్డి, బలరాం, జుబైర్, కస్యం మల్లేష్, శ్యామ్ ఆనంద్ పాల్గొన్నారు.

ఎఫ్‌డీడీఐ-హైదరాబాద్‌లో వార్షిక అకాడమిక్ ఫెస్ట్

రాయదుర్గం: ఫుట్‌వేర్ డిజైన్ అండ్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్(ఎఫ్‌డీడీఐ) హైదరాబాద్ ఆధ్వర్యంలో రాయదుర్గంలోని క్యాంపస్‌లో అయిదురోజుల పాటు వార్షిక అకాడెమిక్ ఫెస్ట్ 'డిజైన్ సింక్' పేరిట నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 21 నుంచి 25 వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఏడాది కాలంలో విద్యార్థులు తమలోని నైపుణ్యాలను చాటడానికి సంస్కృతి, సృజనాత్మకత, ఆవిష్కరణలను ఆవిష్కరించడానికి అవకాశం కల్పిస్తారు. ఎఫ్‌డీడీఐ–హైదరాబాద్‌లోని స్కూల్ ఆఫ్ ఫ్యాషన్ డిజైన్ ఆధ్వర్యంలో 21వ తేదీన ప్రారంభ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఏవోక్ స్టూడియో ఆధ్వర్యంలో చేనేత, వస్త్రాలపై ఏఐ ప్రభావం అనే అంశంపై ప్రత్యేక సెమినార్ నిర్వహిస్తారన్నారు.

జంట జలాశయాల్లో మురుగు చేరకుండా ఏర్పాట్లు



కొత్వాల్‌గూడ ఎస్టీపీ పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

శంషాబాద్: జంట జలాశయాల్లో భవిష్యత్తులో మురుగు నీరు చేరకుండా ఓ అడుగు పడింది. హైదరాబాద్ మెట్రోవాటర్, సీవరేజ్ బోర్డు ఆధ్వర్యంలో మొత్తం నాలుగు చోట్ల రూ.82.23 కోట్లతో నిర్మాణం చేసే ఎస్టీపీల (మురుగునీటి శుద్ధి ప్లాంటు) పనులకు ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మంగళవారం కొత్వాల్‌గూడలో ప్రారంభించారు. ఇందులో కొత్వాల్‌గూడలో కాముని చెరువు ద్వారా వచ్చే మురుగునీటిని శుద్ధి చేసే ఎస్టీపీకి ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..జంట జలాశయాల్లో మురుగునీరు చేరకుండా ప్రభుత్వం పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తోందన్నారు. పట్టణాల్లోని మురుగునీటి వ్యవస్థకు సరైన ప్రణాళికలు ఏర్పాటు చేయాల్సిన అవసరముందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.సుమన్‌రావు, నార్సింగి ఏంఎంసీ మాజీ చెర్మన్ డి.వెంకటేష్‌గౌడ్, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ బండిగోపాల్ యాదవ్, మాజీ సర్పంచ్ ఆర్.గణేష్‌గుప్తా, మాజీ కౌన్సిలర్లు మేకల వెంకటేష్ ముదిరాజ్, కొత్వాల్‌గూడ మాజీ సర్పంచ్ పి. శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

దళితరత్న అవార్డు గ్రహీతలకు సన్మానం



రాజేంద్రనగర్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అందజేసిన దళిత రత్న అవార్డులను పంబాల రాజు, పత్యారా నరసింహ అందుకున్నారు. మంగళవారం స్థానికులు, నాయకులు వారిని అభినందించి సన్మానించారు. అంబేడ్కర్ సంఘం అధ్యక్షుడు గౌడుగు సంజీవ, నార్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్, పత్యార రాజు, పచ్చ నర్సింగ్ రావు, మంత్రి చంద్రశేఖర, నవీన్, సుధీర్, కొత్తపల్లి సంతోష్, రాములు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలు కల్పించాలి

మైలార్‌దేవ్‌పల్లి: పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా సరైన మౌలిక సదుపాయాలను కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని మైలార్‌దేవ్‌పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప లక్ష్మీగూడ, దుర్గానగర్ కాలనీలలో స్థానికుల విజ్ఞప్తి మేరకు ఆయన జలమండలి, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి పర్యటించారు. భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, ఆర్‌జీకే బ్లాక్ ప్రహరీ నిర్మాణ పనులు దెబ్బతిన్నాయని, మ్యాన్‌హోళ్ల కవర్స్ పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయని స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా ఎంటమాలజీ సిబ్బందికి దోమల నివారణ, చెత్త తొలగింపుపై శానిటేషన్ అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో జలమండలి మేనేజర్ రేణుక, జీహెచ్ఎంసీ వర్క్ ఇన్‌స్పెక్టర్ రాహుల్, డివిజన్ అధ్యక్షుడు అడికే జనార్దన్, బబ్లు, మన్మోహన్‌రెడ్డి, సచిన్, శ్రావణ్, పాండుయాదవ్, పూజ, నందిని, శంకర్‌రెడ్డి, శేఖర్, రాకేష్, శానిటేషన్ ఎస్ఎఫ్ఐ, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి

మణికొండలో జలమండలి తనిఖీలు



మోటార్లను స్వాధీనం చేసుకున్న జలమండలి విజిలెన్స్ అధికారులు

మణికొండ: తాగునీటి కనెక్షన్‌లకు మోటార్లను బిగించి అధిక మొత్తంలో నీటిని తీసుకుంటున్న వారిపై జలమండలి విజిలెన్స్ అధికారులు కొరడా ఝులిపిస్తున్నారు. మంగళవారం నుంచి మణికొండ, నార్సింగి మున్సిపాలిటీల పరిధిలో అధికారులు బృందాలు తనిఖీలు చేస్తున్నారు. మొదటి రోజు మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని ఎంప్లాయిస్ కాలనీ, లక్ష్మీనగర్ కాలనీ, నేతాజీ కాలనీలలో నల్లా కనెక్షన్‌లకు ఏర్పాటు చేసిన మోటార్లను స్వాధీనం చేసుకున్నారు. వాటిని ఏర్పాటు చేసిన వారికి రూ.5వేల చొప్పున జరిమానాలను విధిస్తున్నామని విజిలెన్స్ సిబ్బంది తెలిపారు. మరోసారి అదే పద్ధతిలో మోటార్లను ఏర్పాటు చేస్తే వారి నీటి కనెక్షన్‌లను తొలగించడంతో పాటు చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

మహిళా అభ్యున్నతికి కృషి



శేరిలింగంపల్లి: మహిళా అభ్యున్నతికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని జీహెచ్ఎంసీ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు, కాంగ్రెస్ శేరిలింగంపల్లి ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ తెలిపారు. భెల్ ఎంఐజీ కాలనీలోని ఇందిరా గాంధీ మహిళా భవన్‌లో జనశక్తి సంస్థాన్ మహిళా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం మహిళా శక్తి పథకం, వడ్డీలేని రుణాలు, స్కిల్ యూనివర్సిటీ వంటి వాటితో మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు వివరించారు. మాజీ కౌన్సిలర్ జి.మోహన్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు జ్యోతి, సావిత్రీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు గిరి, ఉరిటీ వెంట్రావ్, నర్సింగ్‌ఠాకూర్, ప్రవీణ్, సునీల్ పాల్గొన్నారు.

'వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తున్నాం'

గోల్కొండ: కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్లును తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ అన్నారు. ఈ నెల 19న మజ్లిస్ చేపట్టిన వక్ఫ్ సవరణ బిల్లు నిరసన కార్యక్రమంపై మంగళవారం టోలిచౌకీలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మోదీ సారథ్యంలోని బీజేపీ ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ ఎజెండాను ఒకొక్కటిగా అమలు చేస్తుందని ఆరోపించారు. వక్ఫ్ ఆస్తులు పరిరక్షించి పేద ముస్లింలకు ప్రయోజనం కలిగించే చర్యలు తీసుకునేందుకు చట్టం తేవాలని అలా కాకుండా వక్ఫ్ ఆస్తులను కేంద్ర ప్రభుత్వం తమ గుప్పిట్లోకి తీసుకోవడం అక్రమం అని ఆయన అన్నారు. తెలుగు రాష్ట్రాలలోనే కాకుండా దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ముస్లిం ఆస్తుల పరిరక్షణ, నిర్వహణ కోసం వక్ఫ్ బోర్డులు ఉన్నాయన్నారు. ఎక్కడైనా వక్ఫ్ బోర్డు ఆస్తులు అన్యాక్రాంతం అయితే రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉండాలన్నారు. అలా కాకుండా కేంద్ర ప్రభుత్వమే పెద్దరికం చేస్తూ ముస్లిం మైనార్టీల మనోభావాలను దెబ్బతీయడమే కాకుండా వారి హక్కులను కాలరాస్తున్నారని ఆయన ఆరోపించారు. మజ్లిస్ ఆధ్వర్యంలో ఈ నెల 19న భారీ నిరసన కార్యక్రమం చేపడుతున్నామన్నారు.

హెచ్‌సీయూ పరిశోధక ప్రయోగానికి బ్రేక్‌త్రూ బహుమతి

రాయదుర్గం: హెచ్‌సీయూలోని స్కూల్ ఆఫ్ ఫిజిక్స్‌లోని సీఏఎస్ఈఎల్‌టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రయోగానికి బ్రేక్‌త్రూ బహుమతి లభించింది. సీఏఎల్ఈఎల్‌టీలోని ఫ్యాకల్టీ డాక్టర్ భావనాగోంబర్ నేతృత్వంలోని బృందం ఈ మైలురాయి శాస్త్రీయ విజయంలో ముఖ్యమైన పాత్ర పోషించింది. విశ్వం యొక్క ప్రాథమిక స్వభావం గురించి అవగాహనను విస్తరించిన సీఈఆర్ఎన్‌లో పనిచేస్తున్న అంతర్జాతీయ శాస్త్రవేత్తల అత్యుత్తమ సహకారాన్ని బ్రేక్ త్రూ బహుమతి గుర్తిస్తుంది. కాగా డాక్టర్ భావనాగోంబర్ నాయకత్వంలోని బృందంలో బిస్నుప్రియసాహు, శ్రీనికేతన్ ఆచార్య నిర్వహించిన డార్క్ మ్యాటర్ శోధనల నుంచి ఇటీవలి ఫలితాలను 59వ రెన్ కాంట్రెస్ డియోరియోండ్–2025 సమావేశంలో ప్రదర్శించగా ఈ బహుమతిని ప్రకటించారు.

ఎర్లీబర్డ్ వసూళ్లు రూ. 38 కోట్లు

శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో ప్రాపర్టీ ట్యాక్స్ ఎర్లీ బర్డ్‌లో భాగంగా మంగళవారం నాటికి రూ.38 కోట్లు వసూలైనట్లు అధికారులు తెలిపారు. ఎర్లీబర్డ్ వసూళ్ల లక్ష్యం రూ.132 కోట్లుగా ఉన్నతాధికారులు నిర్దేశించారు. సర్కిల్‌లో డాకెట్ వారీగా టార్గెట్‌తో ఎర్లీ బర్డ్‌లో భాగంగా ప్రాపర్టీ ట్యాక్స్ వసూళ్లకు కాలనీల వారీగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. గేటెడ్ కమ్యూనిటీలు, కాలనీల్లో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నారు.

బీఆర్ఎస్ రజతోత్సవాన్ని విజయవంతం చేయాలి

బండ్లగూడ: వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవాలను విజయవంతం చేయాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి అన్నారు. మంగళవారం బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు రావులకోళ్ల నాగరాజ్ ఆధ్వర్యంలో ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ..ఈ నెల 27న వరంగల్‌లో బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.రవీందర్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ రాముడుయాదవ్, ఆర్గనైజేషన్ సెక్రటరీ గంగని రవికుమార్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నారాయణ, సుధాకర్‌గౌడ్, వెంకటేష్, చంద్రశేఖర్, మహేష్, కీర్తికాంత్, మహేందర్ పాల్గొన్నారు.

మణికొండలో..

మణికొండ: బీఆర్ఎస్ పార్టీ 25 వసంతాల రజతోత్సవ సభను వరంగల్‌లో ఈనెల 27న నిర్వహిస్తున్నారని, దాన్ని విజయవంతం చేయాలని నియోజకవర్గ ఇన్‌చార్జి కార్తీక్‌రెడ్డి సూచించారు. మంగళవారం ఆయన మణికొండలో పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మణికొండ మున్సిపాలిటీలో ఉన్న పార్టీ అభిమానులు, సానుభూతి పరులను పెద్ద ఎత్తున సభకు తరలించాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షుడు డి.సీతారాం, ప్రధాన కార్యదర్శి జి. నరేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కె.ధన్‌రాజ్, మహిళా అధ్యక్షురాలు రూపారెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి

విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలి



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

బండ్లగూడ: విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలని ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. తెలంగాణ భాష, సంస్కృతి శాఖ, శ్రీ మణిదీప్త ఆర్ట్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పేరిణి నాట్యం ఉచిత శిక్షణ శిబిరం పోస్టర్‌ను ఆయన మంగళవారం ఆవిష్కరించారు. 40 రోజుల నాట్య శిక్షణ శిబిరాలను హైదర్షాకోట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తోలీకట్టలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాళీమందిర్‌లోని ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులకు ఉచితంగా నాట్యం నేర్పిస్తూ వారిలోని నైపుణ్యాన్ని వెలికితీస్తున్నామన్నారు. వేసవి సెలవుల్లో విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా తమకు నచ్చిన వాటిలో శిక్షణ పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శ్రీనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలి

అత్తాపూర్: అత్తాపూర్ డివిజన్ ప్రజల తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు అప్పారెడ్డి ముఖేష్ అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆయన స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి పర్యటించారు. ప్రజల నీటి ఇబ్బందులను తెలుసుకోని స్థానికులతో కలిసి జలమండలి జీఎం సాయిలక్ష్మి, డీజీఎం జోహార్ అలీని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అత్తాపూర్‌లో రోజురోజుకూ నీటి ఇబ్బందులు అధికమవుతున్నాయన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నీటి సరఫరా జరగడం లేదన్నారు. వెంటనే నీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ అధికారులకు కలిసి విన్నవించామన్నారు. వారు సానుకూలంగా స్పందించారని బుధవారం అత్తాపూర్‌లో పర్యటించి సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పుప్పాల లక్ష్మణ్, మల్లేష్, జగన్ తదితరులు పాల్గొన్నారు.



జలమండలి జీఎంకు వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు ముఖేష్ తదితరులు